క్లుప్తంగా

ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

కోట: మండలంలోని పెద్దగోవిందపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ మధుశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేశారు. హెచ్ఎం గిరిధర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల ప్రసాద్‌గౌడ్, కొత్తపట్నం సర్పంచ్ తిరుపాలయ్య, ఏడీసీ రఘురామయ్య, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రముఖ వైద్యులు జనార్దన్‌రెడ్డి అన్నారు. ద్వారకామయి ఫంక్షన్ హాల్లో రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, బీ సురేంద్రరెడ్డి, దశరథరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం జీవితాల్లో వెలుగులు

సైదాపురం: వైఎస్సార్ సీపీ హయాంలో ముస్లింల జీవితాల్లో వెలుగులు నిండాయని ఆ పార్టీ మైనార్టీ విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ మహ్మద్‌రసూల్ అన్నారు. సైదాపురం మసీదులో గురువారం హర్ దిల్ వైఎస్సార్, హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు షఫీ, మునీర్, రఫీ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ తాజుద్దీన్, అహ్మద్‌బాషా పాల్గొన్నారు.

రుణపడి ఉంటాం

గూడూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సంచార జాతులు రుణపడి ఉంటాయని తోలు బొమ్మలాట సామాజిక వర్గ జిల్లా అధ్యక్షుడు బిందె శివ పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ కార్యాలయ ఆవరణలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. అనంతరం ఈ నెల 18న నెల్లూరులోని అంబేడ్కర్ భవన్‌లో జరగనున్న సంచార జాతుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనపర్తి రమేష్, సిందే చిన కొండయ్య, గూడూరు డివిజన్ నాయకులు కాలేబాబు, వెంకటేశ్వర్లు, వెంకయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదూరు రత్నం, రమణరావు, గోపాల్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సైదాపురం: మండలంలోని సైదాపురం సచివాలయం-1 పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీఎస్ కన్వీనర్ ఎం రవికుమార్‌యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారన్నారు. అందరు పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవం

నాయుడుపేటటౌన్: పట్టణంలో గురువారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ వారోత్సవాల్లో భాగంగా పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా యూనియన్ నాయకులు పట్టణంలోని జీసెస్ ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమానికి పంపు దినుసులు, నూనె తదితర వంట సామగ్రిని నిర్వాహకురాలు మునిరత్నమ్మకు అందజేశారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సురేంద్రబాబు మాట్లాడుతూ ఆవిర్భావ దిన వారోత్సవాల ను పురస్కరించుకుని పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నాయకులు బీ సతీష్ కుమార్, ఎం సునీల్, వేణు, మాధవరావు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు



చిల్లకూరు: ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ మురళీధర్



దొరవారిసత్రం: లబ్ధిదారుకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



కలువాయి: సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆనంఅరుణమ్మ, నేదురుమల్లి

చిల్లకూరు: జగనన్న సురక్షతో ప్రజల ముగిటకే ప్రభుత్వసేవలు అందించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు వారి ఇళ్ల వద్దకే వెళుతున్నారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. చిల్లకూరులో గురువారం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. నాయకులు కే అశోక్, ఈ అనుదీప్, ఎం శ్రీనివాసులు, కమృద్దీన్, అనురాధ, గోపీయాదవ్, వీఆర్వోలు రమణయ్య, ఏడకొండలు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల పంపిణీ

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అధికారులు అందించారు. మండలంలోని చింతవరం, లింగవరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీఓ నిర్మలాదేవి, తహసీల్దార్ శ్రీనివాసులు ఎంపీటీసీ సభ్యులు పీ మాధవి, డీ కోటేశ్వరరావు, సర్పంచ్‌లు జే సుగణమ్మ, ముత్యాలమ్మ, ఎన్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు

గూడూరు: అర్హతే కొలమానంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. వాలయానందపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, కమిషనర్ వెంకటేశ్వర్లు, బీ విజయ్‌కుమార్, కే నారాయణరెడ్డి, టీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే సేవల ఘనత జగనన్నదే

దొరవారిసత్రం: సంక్షేమ పథకాలు, సేవలు ప్రజలకు వద్దకే చేర్చాలన్న తలంపుతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, ఆ ఘనత ఆయనకే దక్కిందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఏకొల్లు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష సదస్సుకు ఎమ్మెల్యే కిలివేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైస్ ఎంపీపీ డీ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ బ్లెస్సీ,ఎంపీటీసీ సభ్యుడు దొరస్వామి పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోండి

కలువాయి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు జెడ్పీ జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. కలువాయి మండలం కనుపూరుపల్లె, కేశమనేని పల్లెలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జెడ్పీ సీఈఓ చిరంజీవి, తహసీల్దార్ జి. స్వర్ణ, ఎంపీడీఓ నారాయణ, జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, పీఏసీఎస్ చైర్మన్ సీ సుబ్బరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి మేలే లక్ష్యం

రాపూరు: ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చాలన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేసిందని జెడ్పీ సీఈఓ చిరంజీవి అన్నారు. రాపూరు మండలం నెల్లేపల్లె, వేపినాపి సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ రాధిక, పీఏసీఎస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సింధూజ, జీ వెంకటరమణారెడ్డి, శ్రీధర్‌రెడి పాల్గొన్నారు.

సురక్షతో సేవలు సులభతరం

వెంకటగిరి: అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న సురక్షతో కుటుంబ ధ్రువపత్రాలు జారీ చేయడంతోపాటు పథకాలకు అర్హతలున్న వారిని గుర్తించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. పట్టణంలోని 9వ సచివాలయం (అమ్మవారిపేట)లో కౌన్సిలర్ ఎస్ శేఖర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, న్యాయవాది ఎల్ కో టేశ్వరరావు, మున్సిపల్ విప్ పీ లక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, సీ మురళి, కమిషనర్ బీవీ రామయ్య పాల్గొన్నారు.

సమస్యలు సత్వర పరిష్కారం

ఓజిలి: ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు కూడా పరిష్కారం అవుతున్నాయని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని వెంకటరెడ్డి పాళెం పంచాయతీ రాజుపాళెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అధికారులు బుధవారం సర్వే చేశారు. జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, జిల్లా కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు ఓ వరం

సైదాపురం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం అని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని దేవరవేమూరు, తురిమెర్ల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో 1,260 అర్జీలు రాగా, 1060 సమస్యలు పరిష్కరించామన్నారు.

సమస్యలు పరిష్కారం

పెళ్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. దిగవచావలిలో సర్పంచ్ శ్రీపతి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జెడ్పీ టీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీటీసీ సభ్యురాలు శ్యామలమ్మ, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు పాల్గొన్నారు.

పథకాల వందశాతం అమలుకే సురక్ష

సూళ్లూరుపేట: అర్హులందరికీ వందశాతం సంక్షేమ పథకాలు అందజేయడానికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి అన్నారు. గురువారం మన్నారుపోలూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఏ శ్రీధర్, కౌన్సిల్ సభ్యులు యూ రమ్య, విజయలక్ష్మి, శరత్‌గౌడ్, మునిప్రసాద్, బీ మహేష్, టీ సుశీల, జీ మునస్వామి, పీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.



వెంకటగిరి: సర్టిఫికెట్ అందజేస్తున్న భానుప్రియ



రాపూరు: ధ్రువపత్రం ఇస్తున్న నెల్లూరు జెడ్పీ సీఈఓ



సూళ్లూరుపేటలో.. శ్రీమంత్‌రెడ్డి



పెళ్లకూరు: మాట్లాడుతున్న ఎంపీపీ



ఓజిలి: రాజుపాళెంలో సర్వే చేస్తున్న అధికారులు

ఇంటింటా సంక్షేమ వెలుగులు



వెంకటగిరి: నేదురుమల్లిని సత్కరిస్తున్న స్థానికులు



కలువాయి: బుక్‌లెట్ అందజేస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: నవరత్నాల పథకాలతో ఇంటింటా సంక్షేమ వెలుగులు నిండాయని, మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించి, ఆశీర్వదించాలని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 9వ వార్డు ఉపాధ్యాయ నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వార్డు కౌన్సిలర్ కందాటి కల్యాణి తదితరులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్ సురేష్‌రెడ్డి, నాయకులు కందాటి రాజారెడ్డి, కడప బ్రహ్మయ్య, వీ రామారావు, మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, రొంటాల చిన్న, పద్మమ్మ పాల్గొన్నారు.

పారదర్శక పాలన ఘనత వైఎస్సార్ సీపీదే

కలువాయి: దళారులు, మధ్యవర్తులు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పారదర్శక పాలన అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీదేనని ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలువాయి మండలం ఉయ్యాలపల్లె సచివాలయం పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

రాపూరు: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కరుణామయి విద్యాలయ నిర్వాహకులు విజయ్ భరత్ పేర్కొన్నారు. రాపూరు మండలం రాపూరు, గోనుపల్లె గ్రామాల్లోని కరుణామయి విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను, స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిడ్డా చదువుకోవాలన్న లక్ష్యంతో మాతృశ్రీ విజయేశ్వరిదేవి ఉచిత పాఠశాలలు ఏర్పాటు చేసి, చిన్నారులకు ఉచిత విద్య అందిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లితండ్రులకు గ్రామానికి, విజయేశ్వరిదేవికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శంకరయ్య, మస్తానయ్య, పాఠశాలల ఇన్‌చార్జి వెంకట్రాయులు పాల్గొన్నారు.

జగనన్నకే పట్టం కట్టండి



బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి రానున్న ఎన్నికల్లో జగనన్నకే పట్టం కట్టాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. తనియాలి గ్రామం, ఎస్సీ కాలనీ, వేటగిరి పాళెం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఎదురైన ప్రతి సమస్యను ఎంతో ఓపికగ్గా ఎమ్మెల్యే వినడమే కాకుండా అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి వారి అందిన పథకాలు వివరిస్తూ బుక్‌లెట్‌ను అందజేశారు. సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే తమ దృష్టికి తీసురావాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. చెంగాళ్లమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఈ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, నాయకులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మునస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, వెంకటరమణయ్య, పురుషోత్తం, బాబు, సర్పంచ్‌లు సుబ్బమ్మ, మధురెడ్డి, గోపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

యజమానులకు అవగాహన అవసరం



టీకాలను వేస్తున్న డాక్టర్ సురేష్

గూడూరు: పాడి రైతులతోపాటు, పెంపుడు జంతువుల యజమానులకు వాటి నుంచి సంక్రమించే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని పశు సంవర్థక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. స్థానిక సాధూపేట కూడలి ప్రాంతంలోని పశు వైద్యశాలలో గురువారం జూనోసిస్ డే నిర్వహించారు. ఆయన 52 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేశారు. పాడి రైతులకు, పెంపుడు జంతువుల యజమానులకు వాటి ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్ హ్యాండీ క్రాఫ్ట్ బజార్ల ఏర్పాటుకు కృషి



ఓజిలి: చీరలను పరిశీలిస్తున్న విజయలక్ష్మి

వెంకటగిరి: రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో వైఎస్సార్ హ్యాండి క్రాఫ్ట్ బజార్‌లు ఏర్పాటు చేసి చేనేత, హస్త కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తామని హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ బీ విజయలక్ష్మి తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మాస్టర్ వీవర్ నక్కా దుర్గాప్రసాద్‌తో కలసి చేనేత మగ్గాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాల పథకాలు ద్వారా అనేక మంది హస్తకళాకారులు లబ్ధి పొందుతున్నారన్నారు. ఆమె వెంట జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పీవీ రామకృష్ణ, తిరుపతి లేపాక్షి ఎంపోరియం మేనేజర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

హస్తకళాకారులు అభ్యున్నతికి సీఎం కృషి

ఓజిలి: రాష్ట్రంలో హస్తకళాకారుల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బీ విజయలక్ష్మి అన్నారు. ఓజిలిలో చీరలపై హ్యాండ్‌బ్లాక్ ప్రింటింగ్ హస్తకళాకారులు తయారు చేస్తున్న చీరలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీ చంద్రమౌళి, ఏపీహెచ్‌డీసీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పీవీ రామకృష్ణ, తిరుపతి లేపాక్షి ఎంపోరియం మేనేజర్ సత్యనారాయణ, సిబ్బంది వీరాంజనేయులు, హస్తకళాకారులు కామిరెడ్డి భార్గవ్‌రెడ్డి, మనోజ్ఞరెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పన పూర్తి బాధ్యత బీఎల్ఓలదే



వాకాడు: మాట్లాడుతున్న ఆర్డీఓ

గూడూరు: ఎన్నికల సమయానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటర్ల జాబితా రూపకల్పన పూర్తి బాధ్యత బీఎల్వోలదేనని ఆర్డీఓ కిరణ్‌కుమార్ అన్నా రు. వెలుగు కార్యాలయంలో గురువారం ఆయన బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

పనితీరు మెరుగుపడాలి

కోట: బీఎల్వోలు పనితీరు మెరుగుపరుచుకుని, విధులు సక్రమంగా నిర్వర్తించాలని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ పాల్గొని దిశానిర్దేశం చేశారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవానీ, డీటీ మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

బీఎల్వోలతో సమీక్షా సమావేశం

వాకాడు: రానున్న ఎన్నికల దృష్ట్యా వాకాడు మండలంలోని బూత్ లెవల్ ఆఫీసర్‌లతో గురువారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ నరసింహారావు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిని గుర్తించండి



మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ

నాయుడుపేట: కుష్టు నివారణ చర్యల్లో భాగంగా కుష్టు (లెప్రసీ) ఉన్న వారిని గుర్తించాలని అదనపు జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అరుణ సులోచనదేవి వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం నాయుడుపేట గొట్టిప్రోలు ప్రాథమిక ఆ రోగ్యకేంద్రం పరిధిలో పండ్లూరు, తుమ్మూరు అర్బన్ పీహెచ్‌సీ పరిధిలో రాజీవ్‌గాంధీ కాలనీ, ఎల్ఏ సాగరం అర్బన్ పీహెచ్‌సీ పరిధిలో ఎల్ఏ సాగరం ఎస్టీ కాలనీలను సందర్శించారు. డీపీఎంఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీహెచ్ఓ ఎవీఎస్ రాజగోపాల్, నోడల్ అధికారి కె వెంకటగోపాల్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కుష్టురహిత జిల్లానే లక్ష్యం

నాయుడుపేటటౌన్: కుష్టురహిత జిల్లానే లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తూ ఆ వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సీ అరుణ సులోచన దేవి అన్నారు. తుమ్మూరు సబ్‌సెంటర్ పరిధిలో ఎన్‌బీకేఆర్ కాలనీలో వైద్య సిబ్బంది చేస్తున్న ఎల్‌సీడీసీ(లెప్రసీ కేస్‌స్ డిటెక్షన్ క్యాంప్)సర్వేను గురువారం ఆమె పరిశీలించారు. ఆమె వెంట డీపీఎంఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీహెచ్ఈఓ ఏవీఎస్ రాజగోపాల్, నోడల్ అధికారి కే వెంకటగోపాల్ ఉన్నారు.